TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

సంపుటి : 3 సంచిక : 143 | ఆదివారం 17-05-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపు.. విశ్వాస ఘాతుకం: రేవంత్‌రెడ్డి

- పెట్రోల్, డీజిల్ ధరల పెంపు సామాన్యులపై భారం: సీఎం రేవంత్‌రెడ్డి
- డీజిల్ ధరల పెంపుతో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగే ప్రమాదం
- మోదీ ప్రభుత్వ ఆర్థిక విధానాలపై రేవంత్ తీవ్ర విమర్శలు
- ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధాన్ని సాకుగా చూపించి ధరల పెంపు: రేవంత్
- ఎన్నికల ముందు మాట తప్పి ప్రజలను మోసం చేశారని ఆరోపణ
- పెట్రోల్, డీజిల్ ధరల పెంపు విశ్వాస ఘాతుకమని మండిపాటు
- పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్రానికి డిమాండ్
- ధరల పెంపుతో అన్ని రంగాలపై ప్రతికూల ప్రభావం పడుతుందన్న ఆందోళన



వివరాలు 2 లో..



## వాటిని వక్రీకరించారు - 'పరాన్నజీవి' వ్యాఖ్యలపై CJI క్లారిటీ

ఓ కేసు విచారణ సందర్భంగా మౌఖికంగా చేసిన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. నకిలీ, బోగస్ డిగ్రీలతో ఈ వృత్తిలోకి వచ్చేవారిని ఉద్దేశిస్తూనే తాను ఆ వ్యాఖ్యలు చేశానని అన్నారు. మీడియాలోని ఓ వర్గం వాటిని వక్రీకరించిందన్నారు. భారతీయ యువత పట్ల ఎంతో గర్వపడుతున్నానని పేర్కొంటూ సీజేఐ ఓ ప్రకటన విడుదల చేశారు.

"నిన్న ఓ కేసు విచారణ సందర్భంగా మౌఖికంగా చేసిన వ్యాఖ్యలను మీడియాలోని ఓ వర్గం వక్రీకరించిన తీరును చదివి ఎంతో బాధపడ్డా. నకిలీ, బోగస్ డిగ్రీలతో న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించే వారిని ఉద్దేశిస్తూ ఆ విమర్శలు చేశాను. ఇలాంటి వ్యక్తులే.. మీడియా, సోషల్ మీడియాతోపాటు ఇతర రంగాల్లో చొరబడ్డారు. అందుకే వారిని పరాన్నజీవులుగా చెప్పాను. మన దేశ యువతను విమర్శించానని చెప్పడం పూర్తిగా నిరాధారమైనది. దేశ యువతను చూసి ఎంతో గర్వపడుతున్నా. నాపట్ల వారికి గౌరవ మర్యాదలు ఉన్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. నేనూ వారిని అభివృద్ధి చెందిన భారత్‌కు మూలస్తంభాలుగానే చూస్తాను" అని జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు.

# ప్లాస్టిక్ వాడకంతో అనర్థాలు

ప్రజలు ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలి

స్వాచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర




మిగతాది 2లో

## ఏపీ ఐసెట్-2026 ఫలితాల విడుదల




మిగతాది 2లో

## కాకినాడ జిల్లాలో ఘోర ప్రమాదం.. నలుగురి మృతి




సర్పవరం జంక్షన్: కాకినాడ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఉపాధి పనులకు వెళ్తున్న కూలీలు కొవ్వూరు బ్రిడ్జి వద్ద రోడ్డు దాటుతుండగా టిప్పర్ ఢీకొంది. ఈ ఘటనలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పేజి 2లో ▶



## భగీరథ్‌ను పోలీసులకు అప్పగించాం: బండి సంజయ్

హైదరాబాద్: చట్టంపై గౌరవంతో తన కుమారుడు భగీరథ్‌ను పోలీసులకు అప్పగించినట్లు కేంద్ర మంత్రి బండి సంజయ్ వెల్లడించారు. పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న భగీరథ్‌ను లాయర్ల ద్వారా పోలీసులకు అప్పగించామని తెలిపారు. మరోవైపు, అతడు దేశం దాటి వెళ్లిపోకుండా లుకౌట్ నోటీసులు జారీ చేసిన పోలీసులు.. ఐదు బృందాలతో గాలిస్తున్న నేపథ్యంలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. "చట్టం ముందు నా బిడ్డ అయినా, సామాన్యుడైనా సమానమే.. అందరం చట్టానికి లోబడి ఉండాల్సిందే. తాను ఏ తప్పూ చేయలేదని మా అబ్బాయి పదే పదే చెబుతున్నాడు. పేజి 2లో ▶



## మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు

నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలి

మంత్రి సీతక్క సూచన

ఉద్యోగులు హక్కులతో పాటు విధులు కూడా గుర్తుంచుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. స్త్రీనిధి సంస్థను అందరం కాపాడుకోవాలన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు స్త్రీనిధి తోడ్పాటు అందిస్తోందని వెల్లడించారు. మైక్రో ఫైనాన్స్ బాధల నుంచి మహిళలకు విముక్తి కోసం స్త్రీనిధి ఏర్పాటయిందని తెలిపారు. ఇప్పటివరకు రూ.24 వేల కోట్ల రుణాలు పంపిణీ చేసిన స్త్రీనిధి అని చెప్పారు.

పేజి 2లో ▶

## బుల్లెట్ బండిపై చంద్రబాబు..




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకాకుళం జిల్లా నర్సన్నపేటలో పర్యటించారు. 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజావేదిక సమీపంలోని స్టాళ్లను సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో 'స్వర ఆర్ట్ గ్యాలరీ'లో గిరిజనులు ప్రత్యేకంగా రూపొందించిన ఓవర్‌కోట్‌ను ఆయన కొనుగోలు చేసి ధరించారు. అనంతరం శ్రీకాకుళం జిల్లాలో పోలీసులు ఏర్పాటు చేసిన 'హెల్మెట్ బ్యాంక్'ను సందర్శించారు. పోలీసులను అభినందించిన సీఎం హెల్మెట్ ధరించి బుల్లెట్ వాహనం ఎక్కారు. ఆయన వెంట కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు ఉన్నారు.

## SRH vs RCB మ్యాచ్.. సజ్జనార్ హెచ్చరిక



మిగతాది 2లో

## భానుడి భగభగ.. ఆదిలాబాద్‌లో 44 డిగ్రీల ఉష్ణోగ్రత



మిగతాది 2లో

# సంపాదకీయం

## పొదుపు సరే, విదేశీ మదుపులు ఏవీ?

'దేశ ఆర్థిక వ్యవస్థకు నానా సమస్యలు సంచితమవుతున్నాయి. దిగుమతి సుంకాలపై అమెరికాతో మన సంబంధాలు సజావుగా లేవు. అవి కలహశీలంగా పరిణమిస్తున్నాయి. సకల కార్యకలాపాలకు విస్తరిస్తూ, విజృంభిస్తున్న కృత్రిమ మేధ సాంకేతికతను స్వంతంగా సమకూర్చుకోవడంలో మనం వెనుకబడి ఉండడమే కాకుండా తప్పుదోవలో కూడా ఉన్నాము. ఎన్నికలలో జయపతాక నెగురవేసే విషయమై ఎంతగా శ్రద్ధాసక్తులు చూపుతున్నారో అంతకంటే మిన్నగా విదేశీ పెట్టుబడిని మళ్లీ దేశానికి తీసుకువచ్చేందుకు దృష్టి పెట్టాలి, అందుకు దీక్షాదక్షతలు చూపాలి. ప్రైవేట్ పెట్టుబడి స్తబ్ధమైపోయింది. కారణమేమిటి? వ్యాపారరంగ క్షేత్రస్థాయి వాతావరణం అంతులేని కష్టనష్టాలకు మాత్రమే ఆస్కారమిచ్చేదిగా ఉన్నది. అడుగడుగునా కఠిన నిబంధనలు, దర్యాప్తు సంస్థలు వ్యాపారవేత్తలను అమితంగా భయపెడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో వ్యాపార సౌలభ్యం ఎలా సాధ్యమవుతుంది? భారత ఆర్థిక వ్యవస్థ శక్తిసామర్థ్యాల పట్ల ఆశావాదులూ ఉన్నారు, నిరాశావాదులూ ఉన్నారు. అయితే ఈ ఇరువురినీ భారత్ ఒకేలా అసంతృప్తికి లోనుచేస్తోంది మనకు ఇప్పటికీ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన స్టాక్ మార్కెట్ ఉన్నది. దానిని కాపాడుకునేందుకైనా మనం జాగరూకత చూపకపోతే ఎలా?'

పాఠక మహాశయా, ఇవి నా మాటలు అనుకుంటున్నారా? నావి కావు. పోకిరీ వ్యాఖ్యలు చేసే ముందు కొంచెం నెమ్మదించండి. ఇవి రుచిర్ శర్మ (౧ష్ట్రవ =ఌంవ ఖఅఃస ఖ్ఞుశ్రీశ్రీ శీట చీఫ్ఌశీఅం, ఔష్ట్రుఫ్ ఞవత్ ఞతీశీఅస్త్ర ఞఝ్ష్ట్ర ఝబుజూఝ్ఞుశ్రీఌంఎ మొదలైన సుప్రసిద్ధ పుస్తకాల రచయిత) వ్యాఖ్యలవి. దేశ ఆర్థిక వ్యవస్థను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం నిర్వహిస్తున్న తీరుతెన్నులకు తీవ్ర అభిశంసనే ఆ వ్యాఖ్యలు. ఆ వ్యాఖ్యలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నానని ఒప్పుకుంటున్నాను. అమెరికాతో సన్నగిల్లిన సంబంధాలు, విదేశీ పెట్టుబడులను మళ్లీ ఆకర్షించవలసిన ఆవశ్యకత, వ్యాపార సౌలభ్యానికి సానుకూలంగా లేని పరిస్థితులు, దర్యాప్తు సంస్థల పాత్ర గురించి రుచిర్ శర్మ వ్యాఖ్యలతో విభేదించవలసిన అవసరమేమున్నది? ఆ విషయాలేవీ ప్రజల దృష్టికి రావడం లేదు. పార్లమెంటరీ, ప్రజా చర్చలలో వాటిని తెలివిగా ఉపేక్షిస్తున్నప్పుడు ప్రజలకు వాస్తవాలు ఎలా తెలుస్తాయి?నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. రెండు రాష్ట్రాలలో బీజేపీ అధికారంలోకి వచ్చింది. గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆనంద డోలికలలో ఉండగా దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర కష్టనష్టాల నెదుర్కొంటున్న వాస్తవాన్ని ఆయన గుర్తించారు. ఆ కఠోర సత్యాన్ని ఆయన అసాధారణంగా ఒప్పుకున్నారు. ప్రభుత్వం చేసిన తప్పులు, చేయని ప్రజాహిత పనులకు సంభవించిన, ఇంకా సంభవిస్తోన్న ఎనలేని కష్టనష్టాలకు ఉపశమనంగా ప్రజలు త్యాగాలు చేయాలని ప్రధానమంత్రి అభిలషిస్తున్నారు. ఆ మేరకు పిలుపునిచ్చారు కూడా. వాస్తవాలు ఎంత కఠినంగా ఉన్నాయో చూడండి: ఇరాన్‌పై అమెరికా--ఇజ్రాయెల్ సంయుక్త యుద్ధం ప్రారంభమై ఈ నెల 31 నాటికి మూడు నెలలు పూర్తవుతాయి. యుద్ధం ఆగిపోయే సూచనలు కానరావడం లేదు; పశ్చిమాసియాలోని దేశాలన్నీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆ యుద్ధంలో పాల్గొంటూనే ఉన్నాయి; బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 107 డాలర్లుగా ఉన్నది; రూపాయి మారకం విలువ డాలర్‌కు రూ.95.70గా ఉన్నది. రూపాయి విలువ ఎన్నడూ ఇంతగా పతనం కాలేదు; అధికారికంగా వినియోగ ధరల సూచీ ద్రవ్యోల్బణం 3.5శాతం కాగా ఆహార ద్రవ్యోల్బణం 4.33శాతం; గృహావసరాల ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.913 కాగా కమర్షియల్ సిలిండర్ ధర రూ.3077 నుంచి రూ.3237 దాకా ఉంటోంది; డబ్ల్యూపీఐ ద్రవ్యోల్బణం 8.3శాతం; ఏప్రిల్--డిసెంబర్ 2025లో నికర విదేశీ పెట్టుబడి ఇలా ఉన్నది: విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు-- 300 కోట్ల డాలర్లు (ఇది చాలా స్వల్పం) కాగా, విదేశీ సంస్థాగత పెట్టుబడులు 4.3 బిలియన్ డాలర్ల కంటే తక్కువ; 2025--26 ఆర్థిక సంవత్సరంలో ప్రైవేట్ మూలధన పెట్టుబడుల ప్రతిపాదనల మొత్తం విలువ రూ.6.6 నుంచి 6.8 లక్షల కోట్లు; 2025--26లో బంగారం దిగుమతుల విలువ 7200 కోట్ల డాలర్లు; ఏడాదికి 50 రోజుల పని కల్పించే గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసిన తరువాత పేద ప్రజలకు లబ్ధి చేకూర్చే వేతన ఉపాధి కార్యక్రమం ఏదీ అమల్లో లేదు.ఈ సమస్యలన్నిటినీ అధిగమించడమెలా? ప్రస్తుత ఆపత్కాలాన్ని అధిగమించేందుకు చేయవలసిన వాటి విషయమై ఆయన నేరుగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అవేమిటో చూద్దాం. బంగారం దిగుమతులను నిలిపివేయాలి లేదా గణనీయంగా తగ్గించాలి? అన్ని విషయాలలోను పొదుపు పాటించి తీరాలి. ఇంధన వినియోగం, వంటనూనెలు, ఎరువులు మొదలైన వాటి వినియోగంలో ఆత్మసంయమనం వహించాలి. అనవసర దిగుమతులను పూర్తిగా నిరోధించాలి. ఇంకా ఇలాంటివే మరికొన్ని. మంచిదే. ప్రజలు పాటిస్తారు. కొన్ని విషయాలలో ప్రభుత్వ సూచనలు రాకముందే వారు వాటిని పాటిస్తున్నారని కూడా చెప్పవచ్చు. మరీ ముఖ్యమైన విషయమేమిటంటే ప్రధానమంత్రి తక్షణమే చేయవలసింది ఒకటి ఉన్నది: తన ప్రభుత్వ పనితీరును నిశితంగా విశ్లేషించుకోవడం. ఆత్మపరిశీలనతోనే అన్ని మంచి పనులు ప్రారంభమవుతాయి మరి.అడ్డూ అదుపూ లేకుండా ఇంధన వినియోగానికి కారకుడుగా మొదట ప్రధానమంత్రినే చెప్పాలి. ఆయన ఇంచుమించు ప్రతి రోజూ ఢిల్లీ నుంచి సుదూర ప్రాంతాలలో ప్రారంభోత్సవాలకు లేదా కొత్త ప్రభుత్వ పదవీ ప్రమాణ స్వీకారోత్సవాలకు విమానంలో వెళ్లుతుంటారు (తిరిగి ఢిల్లీకి వస్తారు). ఆయన కాన్వాయ్ చాలా పొడవుగా ఉంటుంది. ఇప్పుడు దానిని కుదించారనుకోండి. ఇక ఆయన ఆర్థికమంత్రి దేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుత దుర్గతి గురించి ఒక్కసారి కూడా మాట్లాడలేదు (యూపీఏ ప్రభుత్వ హయాంలో అంతర్జాతీయ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ ఒకటి భారత్‌ను నాలుగు బలహీన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా పేర్కొన్నదని ఆమె మహదానందంతో చెప్పుతుంటారు). 2013--14లో ప్రపంచవ్యాప్త ఆర్థిక సంక్షోభానికి ట్యాపర్ టాంట్రమ్ (ఒక కేంద్ర బ్యాంకు--సాధారణంగా అమెరికా ఫెడరల్ రిజర్వ్-- తన ఆర్థిక ఉద్దీపనను తగ్గిస్తుందని లేదా పెంచుతుందని సంకేతం ఇచ్చినప్పుడు

## భగీరథ్‌ను పోలీసులకు అప్పగించాం: బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి

వాస్తవానికి ఫిర్యాదు రాగానే పీఎస్‌లో అప్పగిద్దామని అనుకున్నా. లాయర్లను సంప్రదించి తన వద్ద ఉన్న ఆధారాలను పోలీసుల ముందు ఉంచాడు. ఆధారాలను చూసి కేసు కొట్టేస్తారని, బెయిల్ తప్పకుండా వస్తుందని లాయర్లు చెప్పారు. ఇవాళే బెయిల్ వస్తుందని లాయర్లు చెబుతున్నారు. ఇంకా జాప్యం చేయడం సరికాదనే ఉద్దేశంతో మా అబ్బాయిని లాయర్ల ద్వారా పోలీసుల విచారణకు అప్పగించాను. న్యాయ వ్యవస్థపై నాకు సంపూర్ణమైన నమ్మకం ఉంది. వాస్తవానికి కోర్టు ఉత్తర్వులు సోమవారం వెలువడే అవకాశం ఉంది. న్యాయ వ్యవస్థపై నమ్మకంతో ఇంకా ఆలస్యం కావొద్దనే ఉద్దేశంతో విచారణకు పంపించాను" అని సంజయ్ పేర్కొన్నారు.

భగీరథ్‌ని అరెస్టు చేశాం..: సీపీ రమేశ్ రెడ్డి

మరోవైపు, పోక్సో కేసులో బండి భగీరథ్‌ను అరెస్టు చేసినట్లు సైబరాబాద్ సీపీ రమేశ్‌రెడ్డి వెల్లడించారు. 'నార్సింగిలో పోలీసు అకాడమీ వద్ద పట్టుకున్నాం. పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్‌కు తరలించాం' అని తెలిపారు.

ఇదిలా ఉండగా.. భగీరథ్‌ని అరెస్టు చేశారంటూ వస్తున్న వార్తలపై కేంద్రమంత్రి బండి సంజయ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "భగీరథ్ అరెస్టు కాలేదు.. పోలీస్ విచారణ కోసం హాజరయ్యాడు. ఇద్దరు న్యాయవాదుల సమక్షంలో పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు" అని పేర్కొంటూ ఓ ఫొటోను షేర్ చేయడం గమనార్హం.

ఈ నెల 8న భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు కాగా.. సీఎం ఆదేశాలతో ఈ కేసుపై డీజీపీ సీవీ ఆనంద్ సిట్ ఏర్పాటు చేశారు. ఈ కేసును కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ దర్యాప్తు చేస్తున్నారు. బాధితురాలి వాంగ్మూలం తర్వాత పోక్సో సెక్షన్లు మార్చారు. భగీరథ్‌పై ఈ ఉదయం పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు

మొదటిపేజీ తరువాయి

32 లక్షల మహిళలకు రుణాలు అందించిందని స్పష్టం చేశారు. తెలంగాణ మహిళలకు నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా తెలంగాణ స్త్రీనిధి మోడల్‌ను అనుసరిస్తున్నాయని.. మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతున్న స్త్రీ నిధి బ్యాంక్‌పై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తప్పుడు ఆరోపణలు వస్తే వెంటనే వెరిఫై చేసి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అప్పుడు ఆరోపణలతో సంస్థ ప్రతిష్ట దెబ్బతినకూడదని మంత్రి వివరించారు. మహిళల అభివృద్ధే సమాజ అభివృద్ధికి పునాది అని చెప్పారు. చిన్న వ్యాపారాలు, గృహాధారిత ఉపాధికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిందే. ఆదివాసీ మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తున్నాం. స్త్రీనిధి మహిళల కోసం మహిళల ఆధ్వర్యంలో నడిచే సంస్థ. స్త్రీనిధిని కాపాడుకోవాలి. ఉద్యోగ అనుకూల ప్రభుత్వం మా ప్రభుత్వం. స్త్రీ నిధి ఏర్పాటులో, దాన్ని విజయవంతం చేయడంలో కృషిచేసిన విద్యాసాగర్ రెడ్డికి అభినందనలు. నూతన నాయకత్వంలో ఈ సంస్థ మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నానని మంత్రి సీతక్క వెల్లడించారు.

## SRH vs RCB మ్యాచ్.. సజ్జనార్ హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: మే 22న ఉప్పల్ వేదికగా జరగనున్న ఎస్‌ఆర్‌హెచ్, ఆర్సీబీ మ్యాచ్‌కు ఉన్న క్రేజ్‌ను సైబర్ కేటుగాళ్లు తమకు అనుకూలంగా మలచుకుంటున్నట్లు సీపీ సజ్జనార్ హెచ్చరించారు. "సోషల్ మీడియా వేదికగా ఐపీఎల్ టికెట్ల బుకింగ్‌కు సంబంధించి అనేక ప్రకటనలు దర్శనమిస్తున్నాయి. అధికారిక టికెటింగ్ భాగస్వామి అయిన 'డిస్ట్రిక్ట్' యాప్‌ను పోలిన రంగులు, లోగోలతో ఉన్న నకిలీ యాప్‌లను సృష్టించి, తక్కువ ధరకే టికెట్లు ఇస్తామంటూ ఊరిస్తున్నారు. ఫేక్ యాప్స్‌తో తస్మాత్ జాగ్రత్త. మ్యాచ్ చూడాలనే ఉత్సాహంతో సోషల్ మీడియాలో వచ్చే అనధికార లింకులను నమ్మి మోసపోవద్దు. ఇలాంటి ఫేక్ యాప్స్, వెబ్‌సైట్లపై నిఘా ఉంచాం. ఎవరికైనా ఇలాంటి యాప్స్, వెబ్‌సైట్ల గురించి తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి" అని సజ్జనార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

## భానుడి భగభగ.. ఆదిలాబాద్‌లో 44 డిగ్రీల ఉష్ణోగ్రత

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఈ నెల 26న నైరుతి రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవుల మీదుగా కేరళ తీరాన్ని తాకుతాయని, అక్కడి నుంచి నాలుగైదు రోజుల్లో తెలంగాణలో ప్రవేశిస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇవాళ ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ అధికారి ధర్మరాజు తెలిపారు. మహబూబ్‌నగర్, గద్వాల, నారాయణపేట జిల్లాల్లో 41-44 డిగ్రీలు, మిగతా జిల్లాల్లో 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు చెప్పారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది.

## కాకినాడ జిల్లాలో ఘోర ప్రమాదం.. నలుగురి మృతి

మొదటిపేజీ తరువాయి

క్షతగాత్రులను కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. మృతులను చీడిగ గ్రామానికి చెందిన వాసంశెట్టి సత్యవతి (60), పాలిక కృష్ణవేణి (35), చిట్టెమ్మ (45), చెల్లూరి అన్నవరం (45)గా గుర్తించారు. మట్టపర్తి అరుణ కుమారి, పాలిక నాగమణి తీవ్రంగా గాయపడ్డారు.




**పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి**

కాకినాడ జిల్లా రోడ్డు ప్రమాదంపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నలుగురు మహిళా ఉపాధి కూలీలు బాధాకరమన్నారు. పని ప్రదేశంలో ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం తీవ్రంగా కలచివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు పరిహారం వెంటనే అందించే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పని ప్రదేశంలో వేగ నియంత్రణకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపు.. విశ్వాస ఘాతుకం: రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: పెట్రోల్, డీజిల్ ధరల పెంపు సామాన్యుల పాలిట పిడుగుపాటులా మారిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యావసర ధరలు పెరుగుతాయని, అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం పడుతుందన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు. మోదీ సర్కార్ అసమర్థ పాలన, అనాలోచిత విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని విమర్శించారు. గత పదేళ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోందన్నారు.

ఇరాన్- ఇజ్రాయెల్ యుద్ధాన్ని సాకుగా చూపించి.. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం సామాన్యుల నడ్డి విరచడమేనని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని చెప్పుకొంటున్న మోదీ ప్రభుత్వం.. ధరల పెంపును ఎలా సమర్థించుకుంటుందని ప్రశ్నించారు. ధరలు పెంచబోమని ఎన్నికలకు ముందు పదేపదే చెప్పి.. ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవక ముందే.. బాదుడు మొదలు పెట్టిందని ధ్వజమెత్తారు. ఇది విశ్వాస ఘాతుకమేనన్నారు. పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## ప్లాస్టిక్ వాడకంతో అనర్థాలు

మొదటిపేజీ తరువాయి


ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకున్నారని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. శనివారం మచిలీపట్నం రైతు బజార్ ప్రాంగణంలో జరిగిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని పక్కా ప్రణాళికతో నిర్వహించాలన్నారు. గ్రామ వార్డు, సచివాలయాల వారీగా ప్రతినెల మూడో శనివారం ఈ కార్యక్రమం తప్పనిసరిగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలను, ప్రజలకు జరిగే నష్టాలను వివరించాలని.. దీనిపై సమగ్ర అవగాహనతో ముందుకు వెళ్లాలని అధికారులకు మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. రాష్ట్రంలో ఆర్టీసీ బస్సుల ప్రైవేటీకరణ ప్రస్తుత పరిస్థితుల్లో తప్పనిసరి అని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు అన్నారు. ప్రభుత్వం ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు సబ్సిడీ ఇస్తున్నప్పటికీ.. ఒక్కో బస్సు ధర సుమారు రూ.1.60 కోట్ల నుంచి రూ. 1.70 కోట్ల వరకు ఉందన్నారు. ?ఇంత పెద్ద మొత్తంలో నిధులు వెచ్చించి బస్సులను కొనుగోలు చేయడం ప్రస్తుతానికి ఆర్టీసీకి, ప్రభుత్వానికి సాధ్యం కాని పనిగా చెప్పుకొచ్చారు. దీనికి బదులుగా బస్సులను ప్రైవేట్ ఆపరేటర్లకు అప్పగిస్తే.. వారే పెట్టుబడులు పెట్టి బస్సులను నడుపుతారన్నారు. దీనివల్ల ఆర్టీసీపై అదనపు ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. ఙూష్ట్రంలో సుమారు 10 వేల బస్సులు నడుస్తున్నాయని ఆర్టీసీ ఛైర్మన్ తెలిపారు. వాటన్నింటి స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను తీసుకురావాలంటే దాదాపు రూ.15 వేల కోట్లు అవసరమని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల ఆర్టీసీపై ఇప్పటికే ఆర్థిక భారం పెరిగిందన్నారు. ప్రయాణికులకు ఛార్జీలు పెంచే ఆలోచన ఏదీ లేదని స్పష్టం చేశారు. డీజిల్ బస్సులతో పోలిస్తే ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ ఖర్చు చాలా తక్కువన్నారు. ఎలక్ట్రిక్ బస్సుల వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గడమే కాకుండా, నిర్వహణ వ్యయం తగ్గి.. ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే అవకాశం ఉంటుందని అన్నారు. రాబోయే రెండు నెలల్లో ఈ ఎలక్టికల్ బస్సులు అందుబాటులోకి వస్తాయని కొనకళ్ల నారాయణ పేర్కొన్నారు.

## ఏపీ ఐసెట్-2026 ఫలితాల విడుదల

మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన ఏపీ ఐసెట్-2026 ఫలితాలను మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా పరీక్షలో మొత్తం 91.41 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్ నంబర్ ద్వారా ఫలితాలను చెక్ చేసుకోవచ్చని సూచించారు.

## ఓటరు జాబితాలో అనర్హులు లేకుండా చూడటమే ఎస్ఐఆర్ లక్ష్యం: సుదర్శన్‌రెడ్డి



హైదరాబాద్: వచ్చే నెల 15 నుంచి తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ మొదలవుతుందని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటికీ వెళ్లి వెరిఫికేషన్ చేస్తామని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు."బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫామ్‌లు ఇస్తారు. ప్రతి ఓటర్‌కు రెండు ఫామ్‌లు అందుతాయి. ఒకటి పూర్తి చేసి మళ్లీ బీఎల్‌వోలకు ఇవ్వాలి. ఇంకో ఫామ్‌ను ఓటరు దగ్గరే అక్‌నాలెడ్జ్ ఫామ్‌గా ఉంచుకోవచ్చు. ఆన్‌లైన్‌లో జశీవతీం.వఎఱ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఎన్యూమరేషన్ చేసుకునే అవకాశం ఉంది. పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫామ్‌లు సేకరించి.. డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇస్తాం. ఓటరు జాబితా ముసాయిదాను రాజకీయ పార్టీలకు ఇస్తాం. వెబ్‌సైట్‌లోనూ పెడతాం. జులై 31న డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇస్తాం. దీనిపై జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు తెలపొచ్చు. అభ్యంతరాలు పరిశీలించాక అక్టోబరు 1న తుది ఓటరు జాబితా ప్రచురిస్తాం. రాష్ట్రంలో చివరిసారిగా 2002లో ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగింది. దాదాపు 25 ఏళ్లకు మళ్లీ ఈ ప్రక్రియ జరగనుంది. ఓటరు జాబితాలో అనర్హులు లేకుండా చూడటమే ఎస్ఐఆర్ ముఖ్య ఉద్దేశం"అని సుదర్శన్‌రెడ్డి తెలిపారు.

TGTEL/25/A0827
ప్రజా దివాస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 17-05-2026

# అధికారులు అప్రమత్తంగా ఉండి ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియను పర్యవేక్షణ చేయాలి

- సరిపడా వాహనాలు సమకూర్చి ధాన్యం తరలింపునకు ఇబ్బందులు లేకుండా చూడాలి
- ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్



రాజన్న సిరిసిల్ల, మే -16 ప్రజా దివాస్

ధాన్యం సేకరణ ప్రక్రియలో నిమగ్నమైన అధికారులు అప్రమత్తంగా ఉండి క్షేత్ర స్థాయిలో కొనుగోళ్ళ ప్రక్రియ వేగవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని, ధాన్యం తరలింపు, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీలో జాప్యం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం, వాహనాల ద్వారా ధాన్యం తరలింపు, హమాలీల సంఖ్య పెంచి అన్ లోడింగ్ చేయడం, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ, రైతులకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై శనివారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఆర్డీఓ లు, పౌర సరఫరాలు, వ్యవసాయ, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, రవాణా, మెప్మా, మార్కెటింగ్, మార్క్ ఫెడ్, కార్మిక శాఖ అధికారులు, అన్ని మండలాల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఏపీఎం లు, ప్యాక్స్ సెక్రటరీలతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తూకం వేయడం, తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు, గోదాములకు తరలించడంపై అధికారులు దృష్టి సారించి, క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుండి తూకం వేసిన ధాన్యం బస్తాలను తరలించేందుకు సరిపడా వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలని, వాహనాలు సమకూర్చకపోతే సంబంధిత కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో డిమాండ్ కు అనుగుణంగా వాహనాలు సమకూర్చాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం లోడింగ్ కోసం, మిల్లులు, అపరల్ పార్క్ లో ధాన్యం అన్ లోడింగ్ చేయడం కోసం హమాలీల కొరత లేకుండా చూడాలని, హమాలీల సంఖ్యను డిమాండ్ కు అనుగుణంగా పెంచి, ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. హమాలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ముఖ్యంగా రైతులకు ఇబ్బందులు కలగకుండా రైతుల నుండి సేకరించిన ధాన్యానికి సంబంధించిన ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ జాప్యం చేయవద్దని ఆదేశించారు. ఏపీఎం లు ప్రత్యేకంగా దీనిపై దృష్టి సారించి తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వద్ద ఉన్న పరిస్థితులను పర్యవేక్షణ చేయడానికి కేటాయించిన రెవెన్యూ, ఇతర శాఖల సిబ్బంది సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలని, క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు లేకుండా, సజావుగా పూర్తి చేసేందుకు అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని, సెలవు రోజుల్లో సైతం అధికారులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అధికారుల క్షేత్ర స్థాయి పర్యటనలతో సమస్యలు పరిష్కరించేందుకు ఆస్కారం ఉంటుందని, తమ పరిధిలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత శాఖల అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు తప్పనిసరిగా తనిఖీలు చేస్తూ సూచనలు చేయాలని సూచించారు.

# వేములవాడలో సిపిఐ ఆధ్వర్యంలో నిరసన

పెరిగిన నిత్యావసరాలు, గ్యాస్, పెట్రోల్ ధరలను నియంత్రించాలని డిమాండ్



వేములవాడ/ ప్రజాదివాస్ మే 16

వేములవాడ మున్సిపల్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిపిఐ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి రాములు నేతృత్వంలో జరిగిన ఈ ఆందోళనలో పెరిగిన గ్యాస్ సిలిండర్, పెట్రోల్, డీజిల్, మరియు నిత్యావసర వస్తువుల ధరలకు వ్యతిరేకంగా నాయకులు గళమెత్తారు. ఈ సందర్భంగా కడారి రాములు మాట్లాడుతూ, ప్రస్తుతం సామాన్య ప్రజలకు నిత్యావసర ధరలు అందుబాటులో లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువులను కొనుగోలు చేయలేని పరిస్థితి నెలకొందని, ధరలు ఆకాశాన్నంటుతున్నా అందుకు అనుగుణంగా సామాన్యుల వేతనాలు పెరగకపోవడం దారుణమన్నారు. దీనివల్ల మధ్యతరగతి, పేద ప్రజలు బతకలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి వంట నూనె, గ్యాస్, పెట్రోల్, డీజీల్ వంటి నిత్యావసరాల ధరలను అదుపు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ నాయకులు వావిలాల నర్సయ్య, తుపాకుల ఎల్లయ్య, రాగుల లింగం, కుమార్ తదితరులు పాల్గొని తమ మద్దతును తెలిపారు.

# కోదురుపాకలో మిడ్ డే మిల్స్ కార్మికుల ధర్నా: పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్

- కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ సామాన్యులపై భారమా?: కేంద్ర ప్రభుత్వంపై మధ్యాహ్న భోజన కార్మికుల ఆగ్రహం

బోయినపల్లి మండలం / ప్రజాదివాస్ మే 16

మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మన్ ఆధ్వర్యంలో నిరసన కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ మరియు నిత్యావసర వస్తువుల ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బోయినిపల్లి మండలం కోదురుపాకలో మధ్యాహ్న భోజన పథకం (మిడ్ డే మిల్స్) కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ కార్మికులనుద్దేశించి మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు గడుస్తున్నా, నిరంతరం ధరలను పెంచుతూ సామాన్య, పేద, మధ్యతరగతి మరియు కార్మిక వర్గాలపై మోయలేని భారాన్ని మోపుతోందని ఆయన మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు, పెట్టుబడిదారులకు తొత్తుగా మారి ప్రపంచ బ్యాంకు ఆదేశాల ప్రకారం నడుచుకుంటూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని ధ్వజమెత్తారు. బడా కార్పొరేట్ కంపెనీలకు చెందిన వేల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం, పేద ప్రజలకు అడిగే హక్కు లేకుండా చేస్తోందని లక్ష్మణ్ ఆరోపించారు. ఎంతోమంది కార్మికులు సుదీర్ఘ పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, బడా పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడాన్ని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. దీనివల్ల కార్మికులు 12 గంటలు పనిచేయాల్సి వస్తోందని, సంఘం పెట్టుకునే హక్కు లేకుండా పోయిందని, కనీస వేతన చట్టాలు అమలు కాకుండా శ్రమ దోపిడీ జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే 44 కార్మిక చట్టాలను యథావిధిగా అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.




ప్రభుత్వ పాఠశాలల్లో పేద పిల్లలకు వంట చేస్తున్న కార్మికులకు గ్యాస్ ధరలు పెంచడం వల్ల వంట చేయడం కూడా భారం అవుతోందని, పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. ధరలు తగ్గించని యెడల కేంద్ర ప్రభుత్వం ప్రజల ఆగ్రహానికి బలికాక తప్పదని స్పష్టం చేశారు. ఈ నిరసన ఆందోళన కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు నడిబొట్టు లక్ష్మి, నాయకులు విమల, లింగంపల్లి శంకరయ్య, రాజేశ్వరి, కవిత, పూజ, వీరయ్య, వెంకటయ్య, మల్లయ్య, నరసవ్వ, శంకరయ్య, లక్ష్మి, రాజవ్వ, కొమురయ్య తదితరులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

# ఎమ్మార్పీఎస్ భవిష్యత్ కార్యాచరణ పై సిరిసిల్ల లో అత్యవసర సమావేశం



ముస్తాబాద్ /మే 16 ప్రజా దివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహించే భవిష్యత్ కార్యాచరణ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ పుట్టా రవి మాదిగ విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశ్రీ.మందకృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు అన్నిఅనుబంధ సంఘాల రాజన్న సిరిసిల్ల నాయకులతో అత్యవసర జిల్లా కార్యవర్గ సమావేశం సమావేశం తేదీ 19-05-2026న సమయం:ఉదయం 10:00గంటలకు స్థలం కే కన్వెన్షన్ కత్తెర దేవదాస్ ఫంక్షన్ హాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా , భవిష్యత్ కార్యాచరణ,గో టు విల్లేజ్ అంశం విద్యావ్యవస్థ సంస్థాగత నిర్మాణం రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న ఎమ్మార్పీఎస్ , ఎం ఎస్ పి, ఎం కె ఎం, వి హెచ్ పి ఎస్, ఎం ఈ ఎఫ్ ఎంజేఫ్ మరియు అన్ని అనుబంధ సంఘాల జాతీయ,రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ, మండల,స్థాయి నాయకులు, నాయకురాలు ప్రతి మండలం నుంచి అన్ని అనుబంధ రంగాల నాయకులు రావలసిందిగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి పుట్ట రవి మాదిగ విజ్ఞప్తి చేశారు

# భీమేశ్వర స్వామి సన్నిధిలో శని జయంతి విశేష పూజలు: భారీగా తరలివచ్చిన భక్తులు

వేములవాడ/ప్రజాదివాస్ మే 16

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయంలో శని అమావాస్య, శని జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. శనివారం రోజున అమావాస్య రావడం, దానికి తోడు శని జయంతి కూడా కావడంతో ఈ రోజుకు విశేష ఆధ్యాత్మిక ప్రాముఖ్యత చేకూరింది. ఈ నేపథ్యంలో ఉదయం నుంచే భక్తులు ఆలయానికి భారీ సంఖ్యలో తరలివచ్చారు.శని జయంతిని పురస్కరించుకుని ఆలయంలోని శ్రీ శనేశ్వర స్వామివారికి అర్చకులు తైలాభిషేకం నిర్వహించారు. భక్తులు స్వామివారికి నవధాన్యాలు, నల్ల వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఏలినాటి శని, అష్టమ శని వంటి గ్రహదోషాలు తొలగి, ఆయురారోగ్య



ఐశ్వర్యాలతో పాటు సుఖశాంతులు కలగాలని భక్తులు స్వామివారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా నవగ్రహాల చుట్టూ తొమ్మిది ప్రదక్షిణలు చేసిన భక్తులు, అనంతరం శ్రీ ఆంజనేయ స్వామివారి సన్నిధిలో "జై హనుమాన్.. జై జై శ్రీరామ్" నామస్మరణతో ప్రదక్షిణలు చేశారు. శని ప్రభావ నివారణకు ఆంజనేయ స్వామి దర్శనం విశేష ఫలితాలను ఇస్తుందని ఆలయ పురోహితులు పేర్కొన్నారు.అనంతరం శ్రీ భీమేశ్వర స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, మహామంగళహారతులు నిర్వహించగా, ఆలయ ప్రాంగణం "ఓం నమఃశివాయ" నామస్మరణతో మారుమోగింది. భక్తులు కోడె మొక్కులతో పాటు వివిధ రకాల మొక్కులు చెల్లించుకుని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. శని జయంతి నాడు శనేశ్వర స్వామిని నిష్ఠతో ఆరాధిస్తే కష్టాలు తొలగి, జీవితంలో విజయాలు సిద్ధిస్తాయని ఆలయ అర్చకులు తెలిపారు. కాగా, శని అమావాస్య పురస్కరించుకుని ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం అధికారులు అన్ని రకాల ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

# వేములవాడ మున్సిపల్ నూతన కమిషనర్ గా లోకేష్ బాధ్యతలు స్వీకరణ..

వేములవాడ/ప్రజాదివాస్ మే 16



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ మున్సిపల్ నూతన కమిషనర్‌గా నియమితులైన లోకేష్ ఈరోజు శనివారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వం నుంచి నియామక ఉత్తర్వులు అందిన అనంతరం ఆయన మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. పట్టణ ప్రగతి, పారిశుధ్య నిర్వహణ, మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. కాగా, వేములవాడ మున్సిపల్ కమిషనర్‌గా లోకేష్ బాధ్యతలు స్వీకరించడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారులు అందరికీ ఉద్యమ వందనాలు

**తెలంగాణ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి ఫ్రీడం ఫైటర్ శ్రీనివాస్ ఏమైంది**




మే 16 ప్రజా దివాస్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు కమిటీని ఏర్పాటు చేస్తూ జి.ఓ నెంబర్ 679 విడుదల చేయడం హర్షణీయం. గత 10 సంవత్సరాలుగా ఉద్యమకారుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ, ఉద్యమకారుల అంశాన్ని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్పించి, ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఉద్యమకారుడికి ఉద్యమ వందనాలు. ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జూన్ 2 న తెలంగాణ ఉద్యమకారులకు అధికారిక గుర్తింపు పత్రాలు అందించే అవకాశం కలగడం ప్రతి ఉద్యమకారుడి గర్వకారణం. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి అడుగు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది. ఉద్యమకారుల త్యాగాలకు ఇదే నిజమైన గౌరవం అని తెలంగాణ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ ఫ్రీడమ్ ఫైటర్ శ్రీనివాస్ పేర్కొన్నారు.

# పాతపాల్వంచలోని శ్రీ షిర్డీ సాయిబాబా భజన మందిరంలో ఘనంగా 13వ వార్షికోత్సవ పూజలు - పూజల్లో పాల్గొన్న డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల దంపతులు

మే 16 ప్రజా దివాస్

13వ వార్షికోత్సవ సందర్భముగా పాతపాల్వంచలోని ప్రసిద్ధి చెందిన శ్రీ షిర్డీ సాయిబాబా భజన మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు చిలుకూరి దినకరశాస్త్రి , దేవాలయం వ్యవస్థాపకులు ముత్యాల కోటేశ్వరరావు, కృష్ణవేణి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు గణపతి పూజ, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు పాల్గొని, పూజలు చేశారు.ఈ పూజా కార్యక్రమాలలో దేవాలయం వ్యవస్థాపకులు ముత్యాల కోటేశ్వరరావు, కట్టా శ్రీను, పాశం నాసరయ్య, కట్టా నర్సింహారావు, వెంకట కృష్ణ, గూడపాటి నాగేశ్వరరావు, ఉపశ్రీ, కృష్ణవేణి, జయలక్ష్మి, మాచవరపు లక్ష్మి, రాఘవమ్మ, కృష్ణకుమారి, మధురవాణి, సామ్రాజ్యం , విజయరాణి, స్వరూపరాణి, వరలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ,నిబద్ధతతో ప్రజల మన్ననలు పొందేలా పని చేయాలి.

**ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ నిత్య జీవనంలో వ్యాయామం, వాకింగ్ భాగం చేసుకోవాలి.**

రాజన్న సిరిసిల్ల జిల్లా మే 16 ప్రజా దివాస్





జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని పరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్, సివిల్ పోలీస్, హోమ్ గార్డ్ సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించారు.సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్‌లను అదనపు ఎస్పీ చంద్రయ్య పరిశీలించారు.

ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ..ప్రతి పోలీస్ అధికారి క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. పోలీస్ అధికారులు,సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమర్థవంతంగా విధులు నిర్వహించగలమని సూచించారు.ప్రతిరోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం లేదా వాకింగ్ చేయాలని,బయట ఆహారం తగ్గించి రెగ్యులర్ హెల్త్ చెకప్ చేయించుకోవాలని తెలిపారు.వీక్లీ పరేడ్ ద్వారా సిబ్బందిలో క్రమశిక్షణ,ఐక్యత పెంపొందడంతో పాటు ఫిజికల్ ఫిట్నెస్ మెరుగుపడుతుందన్నారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందేలా పని చేసి పోలీస్ శాఖకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే ఎప్పుడైనా తనను కలిసి తెలియజేయవచ్చని అన్నారు.ఈ పరేడ్‌లో డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ శ్రీనివాస్, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, ఆర్.ఎస్.ఐ లు రాజు, శ్రవణ్ యాదవ్, శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని

**- ముస్తాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్రెడ్డి డిమాండ్**

ముస్తాబాద్ / మే 16 ప్రజా దివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఏళ్ళబాల్ రెడ్డి.దేశంలో నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యే వరకు అందరూ ఊహించిన విధంగా పెట్రోల్ డీజిల్ ధరలు పెంచకుండా ఎన్నికల ఫలితాలు వెలువడగానే ముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారం కూడా కాకముందే దేశ ప్రజలకు ముఖ్యంగా తెలంగాణ ప్రజలకు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచి మరోసారి అన్యాయం చేశారని గతంలో కిషన్ రెడ్డి ,బండి సంజయ్ పెట్రోల్ ధరలు పెరగవని చాలాసార్లు ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్ర ప్రజలను మోసపూరితమైన మాటలతో అన్యాయం చేసి .నరేంద్ర మోదీ ప్రభుత్వం పెట్రోల్ ధరలు పెంచిందని గతంలో యూపిఏ ప్రభుత్వం నయా పైసా పెంచక ముందే గుజరాత్ ముఖ్యమంత్రి గా ఉన్న నరేంద్ర మోదీ అపహాస్యం చేసే విధంగా వ్యవహరిస్తుండే మూడు రోజుల క్రితం హైదరాబాద్ పర్యటన లో పెట్రోల్ ,డీజిల్ తక్కువ వాడండి బంగారం కొనవద్దు, నూనె తక్కువ వాడాలి అని ప్రజలకు సూచన చేసినప్పుడే ప్రజలకు అనుమానం వచ్చింది ప్రజల నడ్డి విరవపోతున్నారు అని ఆరు నెలల స్టాక్ ఉందని చెప్తూ .యుద్ధం కారణం పేరుతో ధరలు పెంచడం హేమమైన చర్య అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు,జిల్లా ఉపాధ్యక్షులు కొండం రాజిరెడ్డి,మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్,ఆరుట్ల మహేష్,శీల ప్రశాంత్, ఉచ్చిడి బాల్రెడ్డి,తలారి నరసయ్య, గురు బాబు,మామిండ్ల ఆంజనేయులు,తుపాకుల శ్రీనివాస్,సద్ది మధు తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలుపై బీజేపీ ఆరోపణలు అవాస్తవం.. మర్రిపల్లిలో దీటుగా కౌంటర్ ఇచ్చిన కాంగ్రెస్ శ్రేణులు

వేములవాడ/ప్రజాదివాస్ మే 16





వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాలపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు చేసిన ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. మర్రిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు జాగిరి సురేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు సమావేశమై ఈ ఆరోపణలకు దీటుగా కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ విప్ ఆది శీనన్న నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వహణపై అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకునేలా ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు. ఎక్కడైనా చిన్నపాటి సమస్యలు తలెత్తిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రైతులకు నష్టం జరగకుండా తరుగు, రవాణా వంటి అంశాలపై అధికారులు అప్రమత్తంగా ఉంటూ అన్ని విధాలుగా రక్షణ చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు.రాజకీయ లబ్ధి కోసమే కొందరు ప్రభుత్వానికి వ్యతిరేకంగా అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వాస్తవానికి ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి వారికి పూర్తి న్యాయం చేస్తోందని అన్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం రైతులకు మెరుగైన సదుపాయాలు అందుతున్నాయని, ఇది రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న కట్టుబాటుకు నిదర్శనమని చెప్పారు. ఆది శీనన్న మార్గదర్శకత్వంలో రైతులకు పూర్తి న్యాయం జరుగుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండల ఉపాధ్యక్షుడు బత్తిని ఎల్లా గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మానుపాటి పరశురామ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతలకోటి రవీందర్ గౌడ్, మారం రాజేశం, వట్టిమల్ల శ్రీనివాస్, మాసం మల్లేశంలతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేయాలి: అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**- ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట మండలాల్లోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల తనిఖీ**

ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, మే - 16 ప్రజా దివాస్



కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని వెంటనే ఆన్ లోడ్ చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన బస్తాలను వాహనాల ద్వారా మిల్లులకు, గోదాంలకు తరలించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. శనివారం ముస్తాబాద్ మండలం అవునూర్, గూడెం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు, బందనకల్ లోని రత్నవి రైస్ మిల్, నామాపూర్ లోని శ్రీ ధనలక్ష్మి రైస్ మిల్, ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంను అదనపు కలెక్టర్ తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు, గోదాంలకు తరలించిన ధాన్యం హమాలీల సంఖ్యను పెంచుకుని అన్ లోడింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు. వాహనాలు వేగంగా అన్ లోడ్ చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అవసరం మేరకు వాహనాలు సమకూర్చాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు.తనిఖీలో తహసీల్దార్ ఫారూఖ్, రెవెన్యూ అధికారులు, తదితరులు ఉన్నారు.

# గంజాయి సరఫరా, వినియోగాన్ని అరికట్టడమే లక్ష్యంగా నార్కోటిక్ జాగిలాలతో విస్తృత తనిఖీలు.

రాజన్న సిరిసిల్ల జిల్లా మే 16 ప్రజా దివాస్






జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు ఈరోజు నార్కోటిక్ డాగ్ సహాయంతో సిరిసిల్ల, తంగళ్లపల్లి ప్రాంతాల్లోని కిరాణా, పాన్ షాప్‌లతో పాటు బస్టాండ్ పరిసరాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ....జిల్లాలో గంజాయి సరఫరా,వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. అందులో భాగంగానే పాన్ షాప్‌లు, కిరాణా దుకాణాలు, బస్టాండ్ ప్రాంతాల్లో నార్కోటిక్ జాగిలాలతో తరచూ విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో వినూత్న కార్యక్రమాల ద్వారా ప్రజలకు,యువతకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఎవరైనా వ్యక్తుల వద్ద, పాన్ షాప్‌లు, కిరాణా దుకాణాలు లేదా ఇతర షాపుల్లో ప్రభుత్వం నిషేధించిన గంజాయి, మత్తు పదార్థాలు నిల్వ ఉంచినా లేదా విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100/112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ప్రజల సహకారంతోనే మత్తు పదార్థాల నిర్మూలన, భద్రతా చర్యలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని అధికారులు పేర్కొన్నారు.

# మణుగూరు సింగరేణిలో కోట్ల విలువైన బ్రహ్మపుత్ర బుగ్గి పాలు...!

**-ఉత్పత్తే ధ్యేయం... మెయింటెనెన్స్ కు మంగళం పాడారా...?**



మే 16 ప్రజా దివాస్
ఫైర్ స్టేషన్ ఫెయిల్... అధికారుల నిర్లక్ష్యమే కారణమన్న సామాజిక కార్యకర్త న్యాయవాది కర్నే రవ సింగరేణి మణుగూరు ఏరియా పీకేఓసీ-2 గనిలో శుక్రవారం సాయంత్రం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. కోట్ల రూపాయల విలువ చేసే "బ్రహ్మపుత్ర" హైడ్రాలిక్ షావెల్ పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనపై మణుగూరు ఏరియా గ్రామ నివాసి సామాజిక కార్యకర్త న్యాయవాది కర్నే రవి తీవ్రంగా స్పందించారు. శుక్రవారం సెకండ్ షిఫ్ట్‌లో రిలే ఏ , సుమారు సాయంత్రం 5 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. 700 ఆర్ఎల్ బెంచ్‌లో బ్రహ్మపుత్ర షావెల్‌ను ఆపరేటర్ అశోక్ నడుపుతుండగా, ఒక్కసారిగా పొగలు రావడం గమనించారు. వెంటనే దిగి చూసేసరికి మంటలు చెలరేగాయి. ఫైర్ సేఫ్టీ సిస్టమ్ ఫెయిల్ షావెల్‌కు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఆటోమేటిక్‌గా పనిచేసే ఫైర్ సప్రెషన్ సిస్టమ్ ఉందని, అయితే అది మొరాయించడంతోనే ఈ దుర్ఘటన జరిగిందని కర్నే రవి ఆరోపించారు. "ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ మెయింటెనెన్స్‌పై లేకపోవడమే ఈ ప్రమాదానికి కారణం" అని ఆయన విమర్శించారు. అధికారులపై ఆరోపణలు శనివారం విలేకరులతో మాట్లాడిన కర్నే రవి, "గనిలో సేఫ్టీ చూసే అధికారులే కరువయ్యారు. ప్రమోషన్లు వచ్చి ట్రాన్స్‌ఫర్ అయిన అధికారులను కూడా ఉన్నతాధికారులు రిలీవ్ చేయడం లేదు. దీనివల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనియన్ నేతలు కూడా స్ట్రక్చర్ మీటింగ్‌లలో ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లకపోవడం దురదృష్టకరమని అన్నారు. సీఎండీకి విజ్ఞప్తి ఇప్పటికైనా సింగరేణి సంస్థ సీఎండీ, డైరెక్టర్లు మణుగూరు ఏరియాపై ప్రత్యేక దృష్టి సారించాలని కర్నే రవి కోరారు. "లాంగ్ టర్న్‌గా ఒకేచోట ఉన్న అధికారులను వెంటనే బదిలీ చేయాలి. లేకపోతే భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది" అని హెచ్చరించారు. అదే కాకుండా ప్రమోషన్లు ఇచ్చి మణుగూరులోనే స్థిరంగా ఉంచడం వల్ల యూనియన్ లీడర్లు, పొలిటికల్ లీడర్లన్న ఎటువంటి భయం లేకుండా పక్షపాతంగా కార్మికుల ప్రక్షాన నిలబడే మాట్లాడే యూనియన్ లీడర్లు కరువయ్యారని సభముఖంగా తెలియజేశారు. ఈ ఘటనపై సింగరేణి యాజమాన్యం నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. కోట్ల విలువైన యంత్రం దగ్ధం కావడంతో సంస్థకు భారీగా నష్టం వాటిల్లినట్లు సమాచారం.

# మహిళా సమైక్య ఆధ్వర్యంలో టీజీఐఎల్పి సమీక్ష సమావేశం

**ముఖ్యఅతిథిగా హాజరైన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**




మే 16 ప్రజా దివాస్
అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో తెలంగాణ సమ్మిళిత జీవనోపాదుల కార్యక్రమాల పై అమ్రాబాద్, పదర మండలాల కోమ్లతో, వివోఏ లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదరిక నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన తెలంగాణ సమ్మిళిత జీవనోపాధి కార్యక్రమం విస్తరణపై సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ పథకం ద్వారా మరిన్ని గిరిజన కుటుంబాలకు లబ్ధి చేకూర్చేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. సమీక్ష సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలు ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, ములుగు, నారాయణపేట, నాగర్ కర్నూల్ జిల్లాలలోని మరో 7 మండలాలకు ౧+×ౡా ని విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. లబ్ధిదారులు కొత్తగా అదనంగా 8,000 కుటుంబాలను ఈ ప్రాజెక్ట్ కిందకు చేర్చి, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (చీ=ావీ) ద్వారా ఆర్థిక సహాయం అందించనున్నారు. మొత్తం 15,000 కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో మొత్తం 70 కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయించాయని తెలిపారు..

# యూత్ అండ్ స్పోర్ట్స్ థీమ్ కార్యక్రమాలు ఈ నెల 18 నుంచి 23 వరకు..

మే 16 ప్రజా దివాస్
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా యువతలో క్రీడలపై ఆసక్తి, నాయకత్వ లక్షణాల పెంపు, సామాజిక బాధ్యతాభావం మరియు ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ఈ నెల 18 నుంచి 23 వరకు "యూత్ అండ్ స్పోర్ట్స్ థీమ్" కార్యక్రమాలను నిర్వహించనున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో మండల, జిల్లా స్థాయిల్లో ఆరు రోజులపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. యువత, ఎన్‌జీవోలు, యూత్ క్లబ్‌లు, యువజన సంఘాలు, క్రీడా సంఘాలు, క్రీడాభిమానులు మరియు క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమాల వివరాలు: 1. మొదటి రోజు మే 18:"ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ" పేరుతో 2కే, 5కే రన్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 2కే రన్ జడ్పీహెచ్ఎస్ (బి) హైస్కూల్ నుండి ఇందిరాగాంధీ స్టేడియం, కామారెడ్డి వరకు సాగుతుంది. 2. రెండో రోజు మే 19:జిల్లా స్థాయిలో కెరీర్ మార్గదర్శకత్వం, నైపుణ్యాభివృద్ధిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జరుగుతాయి. 3. మూడో రోజు మే 20:యువతలో నాయకత్వ లక్షణాల పెంపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇవి కూడా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జరుగుతాయి. 4. నాలుగో రోజు మే 21:ఇందిరాగాంధీ స్టేడియం, కామారెడ్డిలో



"స్పోర్ట్స్ డే" కార్యక్రమం నిర్వహించబడుతుంది. 5. ఐదో రోజు మే 22:"స్వచ్ఛ తెలంగాణ" లక్ష్యంగా మండల, జిల్లా స్థాయిల్లో శ్రమదానం కార్యక్రమాలు చేపట్టనున్నారు. కామారెడ్డి ఇందిరాగాంధీ స్టేడియం, బాన్సువాడ ప్రొఫెసర్ జయశంకర్ సర్ స్టేడియంలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహిస్తారు. 6. ఆరో రోజు మే 23:జిల్లా స్థాయిలో ఉద్యోగ సాధన, ఉపాధి అవకాశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# శిథిలావస్థకు చేరిన ఉప్పునుంతల రెవెన్యూ కార్యాలయం

**పట్టించుకోని అధికారులు.... భయాందోళనకు గురవుతున్న స్థానికులు**

మే 16 ప్రజా దివాస్



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల రెవెన్యూ కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. మండల రెవెన్యూ కార్యాలయ భవనం పైకప్పు పెచ్చులు ఊడి కింద పడిపోతున్నాయి. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరీ కొన్ని రోజుల్లో వర్షాకాలం రాబోతుంది కాబట్టి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందుగానే భవన మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులను స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాద భరితమైన పరిస్థితి ఉంటే ఎవరు పట్టించుకోవడంలేదని స్థానికులు, ప్రజాప్రతినిధులు అధికారులపై మండిపడుతున్నారు. ఇకనైనా పై అధికారులు స్పందించి వెంటనే భవన మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# యాసంగి సీజన్‌లో మక్కజొన్న కొనుగోలు వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్..

మే 16 ప్రజా దివాస్
యాసంగి 2025-26 సీజన్‌లో జిల్లాలో కొనసాగుతున్న మక్కజొన్న కొనుగోలు ప్రక్రియపై జిల్లా కలెక్టర్ శనివారం తన ఛాంబర్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్, జిల్లా సహకార అధికారి (డీసీఓ), జిల్లా మార్కెటింగ్ అధికారి (డీఎంఓ), డీఎం మార్క్‌ఫెడ్ వేర్‌హౌస్ మేనేజర్లు, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ (టీజీఎస్‌డబ్ల్యూసీ) అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తీసుకువస్తున్న మక్కజొన్నను వేగవంతంగా కొనుగోలు చేసి, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లా సహకార అధికారికి



మండలాల వారీగా కొనుగోలు చేయాల్సిన మక్కజొన్న నిల్వలను నిరంతరం పర్యవేక్షిస్తూ కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే సొసైటీ స్థాయిలో హమాలీల సంఖ్యను పెంచి, కొనుగోలు చేసిన మక్కజొన్న నిల్వలను ప్రతిరోజూ గిడ్డంగులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ (టీజీఎస్‌డబ్ల్యూసీ) రీజినల్ మేనేజర్‌కు ఇప్పటికే గుర్తించిన గోడౌన్లను వెంటనే స్వాధీనం చేసుకుని వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా అన్‌లోడింగ్ పాయింట్ల వద్ద హమాలీల సంఖ్యను పెంచి, ప్రతిరోజూ వాహనాలను పూర్తిస్థాయిలో అన్‌లోడ్ అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో అదనపు నిల్వ సామర్థ్యం కలిగిన గోడౌన్లను గుర్తించి స్టోరేజ్ స్పేస్‌ను అందుబాటులోకి తీసుకురావాలని కూడా సూచించారు. లారీ రవాణా కాంట్రాక్టర్‌కు అవసరమైన లారీల సంఖ్యను పెంచి, మక్కజొన్న రవాణా ప్రక్రియ ఎటువంటి ఆలస్యం లేకుండా నిరంతరాయంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# కుప్రియాల్ వద్ద లారీ బైక్ ఢీకొని వ్యక్తి మృతి..



మే 16 ప్రజా దివాస్
కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల గ్రామానికి చెందిన అనంత సాయినా కృష్ణ (35) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన శుక్రవారం కుప్రియాల్ సమీపంలో చోటుచేసుకుంది. మృతుడు గంగాధర్ కుమారుడు కాగా, కులం రెడ్డి, వృత్తిరీత్యా కూలిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. స్థానికుల సమాచారం మేరకు కుప్రియాల్ వద్ద లారీ బైక్ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన సాయినా కృష్ణను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రికి తీసుకువచ్చేలోపే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.



# వ్యక్తిగత కారణాలవల్ల సిపిఐ పార్టీకి కి రాజీనామా చేసిన కణితి సత్యనారాయణ దొర

మే 16 ప్రజా దివాస్
మణుగూరు : సిపిఐ పార్టీ కి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన సిపిఐ నాయకులు కనితి సత్యనారాయణ దొర ఒక ప్రకటనలో తెలిపారు. తన వ్యక్తి గత కారణాల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు తనకు అన్నీ విధాలా సహకరించిన పార్టీ కార్యకర్తలకు,నియోజకవర్గం,జిల్లా, రాష్ట్ర జాతీయ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిపారు

# అల్జాపూర్ లక్ష్మీనారాయణ శ్రద్ధాంజలి

**-వైస్ చైర్మన్ క్షత్రియ విద్యాసంస్థలు ముఖ్య సలహాదారులు ఎస్ కె ప్రాంతీయ సమాజ్ -తెలంగాణ**

మే 16 ప్రజా దివాన్



నీవు మాకు జన్మనిచ్చి, మమ్మల్ని ఈ స్థాయికి తీసుకువచ్చిన మీరు మా నుండి భౌతికంగా దూరమయిన నీవు మాపై చూపిన ప్రేమ, ఆప్యాయతలు, మధుర జ్ఞాపకాలు ఎల్లప్పుడు మా హృదయాల్లో పదిలంగా నిలిచి ఉంటాయి. అకస్మికంగా అనంతలోకాలకు వెళ్ళిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ కీ॥శే॥ అల్జాపూర్ లక్ష్మి నారాయణ వైస్ చైర్మెన్, క్షత్రియ విద్యా సంస్థలు ముఖ్య సలహాదారులు, ఎస్కె ప్రాంతీయ సమాజ్ - తెలంగాణ శోకతప్త హృదయాలతో.... మీ కుటుంబ సభ్యులు, అల్జాపూర్ పరివారం, క్షత్రియ విద్యాసంస్థలుమాజీ మున్సిపల్ చైర్ పర్సన్పి తృవియోగం

నవతెలంగాణ ఆర్మూర్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్ కు పితృవియోగం పొందినారు. తండ్రి అల్జాపూర్ లక్ష్మీనారాయణ (65) శనివారం ఉదయం మరణించారు. 2000 సంవత్సరం నుండి మున్సిపల్ చైర్మన్ గా పట్టణ ప్రజలకు పండిత్ వినీత సేవలను అందించారు. వీరి సోదరులు క్షత్రియ విద్యా సంస్థలను స్థాపించి ఎందరో విద్యార్థిని విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దినారు. అందరితో కలుపుగోలుగా ఉండే ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు ,విద్యావేత్తలు, వ్యాపారస్తులు తీవ్ర సంతాపం వ్యక్తం చేసినారు.

# చైల్డ్ డెత్ రివ్యూ కార్యక్రమం

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ఆదేశాల మేరకు**

మే 16 ప్రజా దివాస్



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా తుకారాం రాథోడ్ ఆదేశాల మేరకు, జిల్లా చైల్డ్ హెల్త్ అండ్ ఇమ్యూనిజేషన్ అధికారి డా ప్రతాప్ సమక్షంలో జిల్లా డి యం ఎచ్ ఓ కార్యాలయంలో ఏప్రిల్ నెలకు సంబంధించిన చిన్నారుల మరణాలపై చైల్డ్ డెత్ రివ్యూ కార్యక్రమం నిర్వహించబడింది.సమావేశంలో చిన్నారుల మరణాలకు సంబంధించిన వివరాలను సమగ్రంగా పరిశీలించి, మరణాలకు దారితీసిన కారణాలపై విచారణ చేపట్టారు. భవిష్యత్తులో ఇలాంటి మరణాలను నివారించేందుకు అవసరమైన చర్యలపై వైద్య అధికారులకు సూచనలు అందజేయబడినవి.అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ మాతృ మరియు శిశు మరణాలను నివారించేందుకు ఆరోగ్య సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు. అలాగే గర్భిణీలు మరియు బాలింతలకు ప్రసవం అనంతరం పిల్లలు రెండు సంవత్సరాలు వయస్సు వచ్చే వరకు నిరంతర ఆరోగ్య విద్య, పోషకాహార సూచనలు మరియు వైద్య సేవలపై అవగాహన కల్పించాలని వివరించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, సిహెచ్ఓ నాగభూషణం మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# మన ఊరు మన భద్రత మన బాధ్యత

**- ఆర్మూర్, ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్**

మే 16 ప్రజా దివాస్




ఈరోజూ రాంపూర్ర్. విలేజ్ లో మన ఊరు మన భద్రత మన బాధ్యత అనే కార్యక్రమంలో లో భాగంగా గ్రామంలో పాల్గొన్న ఆర్మూర్ ఎస్హెచ్ఓ సత్యనారాయణ గౌడ్ గ్రామంలో ట్రాఫిక్ నియమాల గురించి మరియు మత్తు పదార్థాల గురించి మరియు సైబర్ నేరాల కార్యక్రమాలపై అవగాహన సదస్సు నిర్వహించడమైనది ఇందులో భాగంగా గ్రామ ప్రజలు మరియు విడిసి సభ్యులు గ్రామ సర్పంచ్ లావణ్య రాజేందర్ మరియు వార్డు మెంబర్లు ఐకెపి మహిళా సంఘాలు యువకులు తదితరులు హాజరయ్యారు.

# రైతుల విశ్వాసమే విజయ డైరీ బలం : మంత్రి తుమ్మల

**- ఖమ్మం విజయ డెయిరీకి పూర్వ వైభవం తీసుకురావాలి మంత్రి తుమ్మల**
**- రాష్ట్రంలోనే ఆదర్శ డెయిరీగా తీర్చిదిద్దాలి**
**- రోటరీ నగర్ విజయ డెయిరీకి మరమ్మతులు**
**- అన్ని హంగులతో ఆధునికరణ**
**- ఖమ్మం జిల్లా పాడి పరిశ్రమ అభివృద్ధి సమీక్షలో మంత్రి తుమ్మల**

మే 16 ప్రజా దివాస్

ఖమ్మం విజయ డెయిరీకి తిరిగి పూర్వ వైభవం తీసుకురావాలని, రాష్ట్రంలోనే ఆదర్శ డెయిరీగా నిలిచేలా సమగ్ర అభివృద్ధి చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. రోటరీ నగర్‌లో ఉన్న విజయ డెయిరీ భవనానికి తక్షణ మరమ్మతులు చేపట్టి, ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలని స్పష్టం చేశారు. శనివారం సచివాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ కె. చంద్రశేఖర్ రెడ్డితో కలిసి మంత్రి పాడి పరిశ్రమ అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. ఖమ్మం జిల్లాలో పాల ఉత్పత్తి, సేకరణ, రైతులకు లభించే మద్దతు, మహిళల భాగస్వామ్యం వంటి అంశాలపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు.ఉమ్మడి రాష్ట్రంలో విజయ డెయిరీ వైభవం...ఉమ్మడి రాష్ట్ర కాలంలో విజయ డెయిరీ రోజుకు పదివేల లీటర్ల పాల సేకరణతో



కళకళలాడేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తు చేశారు. రైతులకు నమ్మకమైన సంస్థగా నిలిచిన విజయ డెయిరీ మళ్లీ అదే స్థాయిలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లాలో పాడి పరిశ్రమకు అపార అవకాశాలు ఉన్న నేపథ్యంలో రైతుల్లో విశ్వాసం పెంపొందించేలా పారదర్శక విధానాలు అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఖమ్మం డెయిరీ ఆధునీకరణపై మంత్రి దృష్టి ఖమ్మం జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. సమర్థులైన అధికారులు రైతుల సమస్యలను సానుభూతితో అర్థం చేసుకుని వేగంగా పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి పాల సేకరణ వ్యవస్థను బలోపేతం చేయడం, పాల రవాణా మార్గాలను శాస్త్రీయంగా పునర్వ్యవస్థీకరించడం, మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా పాడి పరిశ్రమకు కొత్త ఊపిరి పోయాలని అభిప్రాయపడ్డారు.మహిళా సాధికారతతో పాడి పరిశ్రమకు బలం...గ్రామీణ ప్రాంతాల్లో మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా పాల సేకరణను పకడ్బందీగా చేపట్టాలని మంత్రి సూచించారు. పాడి రైతులకు అవసరమైన బ్యాంకు రుణాలు అందేలా అధికారులు సమన్వయం చేయాలని ఆదేశించారు.స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ముల్కనూర్ డెయిరీ అభివృద్ధి నమూనాను వివరించగా మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ముల్కనూర్ నమూనాను మించి ఖమ్మం జిల్లాలో పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలని, గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పాల ఉత్పత్తి పెంపుకు కార్యాచరణ...జిల్లాలో పశువుల సంఖ్యను పెంచడం ద్వారా పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచే అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. పాల ఉత్పత్తి నుంచి మార్కెటింగ్ వరకు సమగ్ర వ్యవస్థను ఏర్పాటు చేసి రైతులకు మెరుగైన ధరలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రైతుల విశ్వాసమే విజయ డెయిరీ బలం...మంత్రి ఆలోచనలకు అనుగుణంగా విజయ డెయిరీ ఇప్పటికే అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేసిందని చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లాలో నాణ్యమైన పాల సేకరణకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, అత్యంత పారదర్శకంగా పాడి పరిశ్రమ అభివృద్ధి చెందేలా పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు.ఈ సమీక్ష సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, సహకార శాఖ రిజిస్ట్రార్ రాహుల్ రాజ్, విజయ డెయిరీ జనరల్ మేనేజర్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# అల్లం బాల కిషోర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత 'శీతల మజ్జిగ పంపిణీ

**- అల్లం బాల కిషోర్ రెడ్డి ఫౌండేషన్ దాహ నివారణ సేవ**

మే 16 ప్రజా దివాస్

ఎండ తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న ఈ సమయంలో, రైతులు, పశువుల వ్యాపారులు మరియు ప్రయాణికులకు చల్లని ఉపశమనం కల్పించే ఉద్దేశ్యంతో అల్లం బాల కిషోర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత 'శీతల మజ్జిగ పంపిణీ' 'దాహ నివారణ సేవ' కార్యక్రమం కొమ్మాల అంగడి ప్రాంగణంలో ఘనంగా జరిగింది.మన ప్రియతమ నాయకులు అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి ఆలోచనతో ప్రారంభమైన ఈ సేవా కార్యక్రమం ప్రజల నుండి విశేష స్పందనను పొందింది. దాదాపు 3,500 మందికి పైగా రైతులు, పశువుల వ్యాపారులు మరియు ప్రయాణికులకు ఉచితంగా శీతల మజ్జిగ పంపిణీ చేసి, ఎండ వేడి నుండి ఉపశమనం కల్పించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా నాయకులు, గీసుకొండ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ జిల్లా నాయకులు అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా స్వయంగా మజ్జిగ పంపిణీ చేయడం విశేషంగా నిలిచింది.ప్రజలతో కలిసిమెలిసి సేవ చేయాలనే వారి తపన ఈ కార్యక్రమం ద్వారా స్పష్టమైంది.ఈ సందర్భంగా కొమ్మాల సర్పంచ్ కన్నెబోయిన యమునా ప్రవీణ్, ద్రశుతండ సర్పంచ్ కేలోతు అమృత బిక్షపతి, సూర్య తండా సర్పంచ్ బాణోతు రాఘవేంద్ర, మాజీ ఎంపీటీసీ బానోతు శ్రీనివాస్, నాయకులు తుప్పరి వికాస్,దౌడు సునీల్,పాకనాటి మధు,గాడిదుల బొంద్యాలు,బోయ అశోక్,తుప్పరి క్రాంతి,సాయిలీ మధు,బోగి శ్రీను,దౌడు రాజేష్, ధరంసోత్ వీరన్న, వాంకుడోత్



తిరుపతి,గూగులోతు రాజు,గద్దల రమేష్ మరియు తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.ప్రతి శనివారం ఈ ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సమాజ సేవ పట్ల అంకితభావంతో, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలిచిందని స్థానికులు అభినందించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..


**- ఆరుగురికి రూ.2,14,500 ఆర్థిక సహాయం**

మే 16 ప్రజా దివాస్

ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం ఆరుగురు లబ్ధిదారులకు రూ.2,14,500 విలువైన చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులు అందజేశారు.దోమకొండ గ్రామానికి చెందిన ఐదుగురికి, గొట్టుముక్కుల గ్రామానికి చెందిన ఒకరికి చెక్కులు పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆశబోయిన శ్రీనివాస్ తెలిపారు.లబ్ధిదారులలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నల్లపు రమేష్‌కు రూ.60,000, లింగ సక్కుబాయికి రూ.60,000, దూకుడు బాలరాజుకు రూ.32,000, నాగయ్యకు రూ.19,000, శ్రీధర్ బండారికి రూ.23,500, మల్లారెడ్డికి రూ.20,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందని పేర్కొన్నారు. షబ్బీర్ అలీ సహకారంతో లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి చెక్కులు అందజేసినట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఐరనీ నరసయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆశబోయిన శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ తీగల తిరుమల గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, ఏఎంసీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, శంకర్ రెడ్డి, అబ్రబోయిన రాజు, నయీమ్, నేతల మల్లేశం, పెద్దిరెడ్డి సిద్ధారెడ్డి, షమ్మీ, మరి శేఖర్, నర్సింలు, రవి, మహమ్మద్, నిమ్మ బాలరాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యో ఎవరూ పట్టించుకోపట్లేదు..:




## కేన్స్ విమర్శలపై అలియా కౌంటర్



కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో బాలీవుడ్ నటి అలియా హోయలొలికించారు. అయితే, ఈ వేడుకలో ఆమెపై కొన్ని విమర్శలు వచ్చాయి. తాజాగా కొందరు ఆమెను ట్రోల్ చేయగా.. వాళ్లకు అలియా తన స్టైల్‌లో కౌంటర్ ఇచ్చారు. తన ఫ్యాషన్ ఎంపికలతో అందరి దృష్టిని ఆమె ఆకర్షించగా.. రెడ్ కార్పెట్‌పై అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్లు ఆమెను పట్టించుకోలేదని సోషల్ మీడియాలో కొన్ని పోస్టులు, వీడియోలు వైరల్ అయ్యాయి.

"అయ్యో పాపం.. మిమ్మల్ని అక్కడ ఎవరూ గుర్తించలేదు" అని ఒక నెటిజన్ కామెంట్ పెట్టగా.. దీనికి అలియా రిప్లై పెట్టారు.




"అయ్యో పాపం అనే మాట ఎందుకులెండి.. మీరు నన్ను గుర్తించారు కదా..!"

అని చమత్కారంగా సమాధానమిచ్చారు. ఈ రిప్లై వైరల్ అవుతుండగా.. ట్రోలర్స్‌కు ఎలా బుద్ధి చెప్పాలో మీకు బాగా తెలుసంటూ అలియాను ప్రశంసిస్తున్నారు.

**మే 12** నుంచి 23 వరకు కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ఫ్రాన్స్ వేదికగా జరుగుతుంది. ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు వారి ఫ్యాషన్ దుస్తులతో ఆకర్షించారు.

## కేన్స్‌లో ఊర్వశీ రౌతేలా లుక్..





అలియా భట్ రెడ్ కార్పెట్‌పై మెరవగా.. మరో నటి ఊర్వశీ రౌతే లా లుక్ బాగా వైరలైంది. ఊర్వశీ లుక్ కేన్స్ చర్రితలోనే అత్యంత విలువైనదని ఫ్యాషన్ నిపుణులు చెప్పారు. ఆమె ధరించన క్రిస్టల్ గౌను. ధర దాదాపు **రూ.1,491 కోట్లు** ఉంటుందని సమాచారం.



# ఎట్టకేలకు ప్రేక్షకుల ముందుకువచ్చిన సూర్య సినిమా.. క్షమాపణలు చెప్పిన నిర్మాణ సంస్థ

మే 14న విడుదల కావాల్సిన సూర్య 'కరుప్పు' నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. చివరి నిమిషంలో కొన్ని అనివార్య కారణాల వల్ల షో రద్దు కావడంతో దర్శకుడు భావోద్వేగానికి గురయ్యారు. ఆయనకు సపోర్ట్ చేస్తూ స్టార్స్ పోస్టులు పెట్టారు. 24 గంటల తర్వాత ఈ చిత్రం ఎట్టకేలకు థియేటర్‌లలో సందడి చేస్తోంది.తాజాగా ఈ సినిమా ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఓ పోస్ట్ పెట్టింది. కొన్ని సినిమాలు పరీక్షిస్తాయని పేర్కొంది. "సమయాన్ని మాత్రమే కాకుండా, హృదయాన్ని కూడా పరీక్షించే ప్రయాణాలు కొన్ని ఉంటాయి. 'కరుప్పు' కోసం ఎదురుచూసి, నిరంతరం దాని గురించి ఆరాతీస్తూ మా ఆలస్యాన్ని భరిస్తూ మాపై నమ్మకం ఉంచిన ప్రతిఒక్కరికీ క్షమాపణలు చెబుతున్నాము. ఈ ఎదురుచూపు ఎంత బాధాకరమైనదో మాకు తెలుసు. మీలో చాలామంది ఎంతో ప్రేమతో, అంచనాలతో ఈ సినిమా కోసం వేచి ఉన్నారని కూడా తెలుసు. ఈ ఆలస్యానికి మేం కూడా అంతే బాధపడ్డాం. కానీ ఇలాంటి పరిస్థితుల్లోనూ మీ మద్దతు, మీరు పెట్టిన మెసేజ్‌లు, మీ అచంచలమైన ప్రేమే ఈరోజు మా కలను నిజం చేస్తూ మీ ముందుకు ఈ సినిమా రూపంలో వచ్చింది" అని నిర్మాణ సంస్థ తెలిపింది.సూర్య హీరోగా ఆర్‌జే బాలాజీ రూపొందించిన ఈ సినిమా తెలుగులో 'వీరభద్రుడు' పేరుతో రానుంది. సూర్యకు జోడీగా త్రిష నటించారు. గత సినిమాలకు సంబంధించి ఫైనాన్సియర్లకు చెల్లించాల్సిన బకాయిలు సకాలంలో సర్దుబాటు కాకపోవడంతో అనుకున్న సమయానికి విడుదల కాలేదు. చర్చల అనంతరం నేడు ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది.

# విక్రమ్‌తో డెలులు



డెలులు పాత్రలో కనిపించి 'సర్వం మాయ' చిత్రంతో క్యూట్ దెయ్యంగా యువతలో మంచి క్రేజ్‌ను సొంతం చేసుకుంది మలయాళ తార రియా శిబు. ఈ నెల 15న 'అతిరథి' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించనున్న రియా.. తదుపరి తమిళ అగ్రహీరో విక్రమ్‌తో నటించే అవకాశాన్ని చేజిక్కించుకుంది. ఈ విషయాన్ని డెలులు మా చిత్రంలో నటించబోతుందీ అంటూ 'చియాన్63'(ప్రచార టైటిల్) చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. విక్రమ్ కథానాయకుడిగా దర్శకుడు ఆనంద్ శంకర్ తెరకెక్కిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రమిది. గతేడాది విక్రమ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'వీర ధీర శూర: పార్ట్ 2' సినిమాకి రియా శిబు నిర్మాతగా వ్యవహరించారు. ఇప్పుడామె అదే హీరో సరసన నటించబోతుందని చిత్రబృందం పోస్టర్‌ను ఆవిష్కరించింది. ఈ సందర్భంగా ఇన్‌స్టాలో.. 'అగ్నికి ఆజ్యం పోస్తున్నాం. 'చియాన్ 63' తారాగణంలో ఫిమేల్ లీడ్‌గా డెలులు.. రియాశిబు భాగమయ్యారు' అనే వ్యాఖ్యల్ని జోడించింది.

### మెగా ఫోన్ పట్టిన టాలీవుడ్ హీరో..

# బర్త్‌డే స్పెషల్ సర్‌ప్రైజ్



ఇప్పటివరకూ నటుడిగా, గాయకుడిగా, గేయరచయితగా తన ప్రతిభను చాటుకున్న రామ్‌పోతినేని .. ఇప్పుడు దర్శకుడిగా తొలి చిత్రాన్ని రూపొందించేందుకు సిద్ధమయ్యారు. తన 23వ సినిమాకు తానే దర్శకత్వం వహిస్తున్నట్లు ప్రకటించారు. నేడు తన పుట్టినరోజు సందర్భంగా స్వీయ దర్శకత్వంలో రానున్న సినిమా విశేషాలు పంచుకున్నారు.

ప్రస్తుతానికి »#RAPO23µగా ఈ సినిమా ప్రచారంలో ఉంది. సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కించనున్నారు. 'రాపో సినిమాటిక్స్' బ్యానర్‌పై కృష్ణ పోతినేని దీన్ని నిర్మించనున్నారు. ఇందులో రామ్ 'వీర' పాత్రలో కనిపించనున్నారు. లెదర్ జాకెట్‌తో వెనకవైపు నిలబడి ఉన్న ఆయన లుక్ స్టైలిష్‌గా ఆకట్టుకుంటోంది. పోస్టర్‌ను పంచుకుంటూ 'ఒంటరి తోడేలు కథ ఇది' అనే ట్యాగ్‌లైన్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఈ కథను కూడా రామ్ స్వయంగా సిద్ధం చేసినట్లు సమాచారం. జూన్‌లో రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభించి, డిసెంబర్‌లో సినిమాను విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించనున్నారు.

**రామ్ గురించి మీకు ఈ విషయాలు తెలుసా..**

రామ్‌పోతినేని యూట్యూబ్‌లో హిందీ డబ్బింగ్ సినిమాలతో నార్త్ ఇండియాలో భారీ క్రేజ్ సొంతం చేసుకున్నారు. హిందీ డబ్బింగ్ సినిమాల ద్వారా 2 బిలియన్లకు పైగా వ్యూస్ సాధించిన తొలి సౌత్ ఇండియన్ హీరోగా రికార్డు సృష్టించారు.


'కందిరీగ', 'నేను శైలజ', 'ఉన్నది ఒక్కటే జిందగీ', 'హలో గురు ప్రేమ కోసమే', 'డబుల్ ఇస్మార్ట్' సహా 9కి పైగా సినిమాలు 100 మిలియన్‌ల క్లబ్‌లో చేరాయి.

యూట్యూబ్‌లో 1 మిలియన్ సబ్‌స్క్రైబర్స్ మార్క్‌ను అందుకున్న తొలి టాలీవుడ్ హీరోగా గుర్తింపు పొందారు.

'ఇస్మార్ట్ శంకర్' చిత్రం రూ.65 కోట్లకుపైగా గ్రాస్ వసూలు చేసి రామ్ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది.


11 ఏళ్ల వయసులోనే 'ఆడయాళం' షార్ట్ ఫిలింలో నటించి యూరోపియన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ నటుడు అవార్డు అందుకున్నారు.

# 800 డ్యాన్సర్ల మధ్య ఓ కీలక గీతంలో శ్రద్ధ!



రెండేళ్ల క్రితం 'స్త్రీ 2'తో ఓ భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకొని అగ్ర కథానాయికగా కొనసాగుతోంది శ్రద్ధా కపూర్. ఇప్పుడామె ఓ బయోపిక్‌తో అలరించనుంది. మహారాష్ట్రకు చెందిన జానపద కళాకారిణి విఠాబాయి భావు మాంగ్ నారాయణ్‌గావ్‌కర్ జీవితం ఆధారంగా రూపొందుతున్న ఓ చిత్రంలో శ్రద్ధ ప్రధాన పాత్రలో నటిస్తున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఓ పాటతో ఈ సినిమా షూటింగ్ పూర్తయినట్లు తెలుస్తోంది. ఎనిమిది వందల మంది డ్యాన్సర్ల మధ్య ఈ గీతాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దారని, ఇది శ్రద్ధ పాత్రకు సంబంధించిన ప్రయాణాన్ని చూపించనుందని బాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ ప్రాజెక్ట్‌కు 'ఈత' అనే పేరు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం.

# టామ్ క్రూజ్ చిత్రం కోసం తెలుగు దర్శకుడు?



విజయవంతమైన 'మిషన్ ఇంపాజిబుల్' చిత్రాలతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు హాలీవుడ్ కథానాయకుడు టామ్ క్రూజ్. ప్రస్తుతం ఆయన 'డిగ్గర్' అనే సినిమాతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ హాలీవుడ్ చిత్రం అక్టోబరు 2న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈలోగానే తన తదుపరి సినిమాకి సంబంధించి ఆసక్తికర వార్త బయటకొచ్చింది. ఇప్పుడాయన పారామౌంట్ పిక్చర్స్ సంస్థలో 'డూపెల్‌గాంగర్' అనే స్పై థ్రిల్లర్ చిత్రం చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. దీన్ని తెలుగు మూలాలున్న యువ దర్శకుడు అనీష్ చాగంటి తెరకెక్కించే అవకాశముందని హాలీవుడ్ మీడియాలో వార్తలు వినిపిస్తున్నాయి. 2018లో వచ్చిన 'సెర్చింగ్' అనే చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు అనీష్. ఆయన.. డాన్ ఫ్రే కలిసి రాసిన 'డూపెల్‌గాంగర్' స్క్రిప్ట్‌నే పారామౌంట్ సంస్థ కొనుగోలు చేసినట్లు తెలిసింది. ఇప్పుడా స్పై థ్రిల్లర్ కథతోనే టామ్ క్రూజ్‌ని అనీష్ సంప్రదించినట్లు తెలిసింది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ విషయమై వీళ్లిద్దరి మధ్య పలుమార్లు చర్చలు జరిగినట్లు సమాచారం. దీనిపై టామ్ నుంచి సూత్రప్రాయంగా అంగీకారం లభించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

# కుటుంబ సమేతంగా 'బ్లాస్ట్'కి రెడీ!



కథానాయకుడు అర్జున్, అభిరామి, ప్రీతి ముకుందన్ ప్రధాన పాత్రల్లో రూపొందిన సినిమా 'బ్లాస్ట్'. సుభాష్ కె.రాజ్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని 'లవ్‌టుడే', 'డ్రాగన్' చిత్రాలతో వరుస విజయాలను అందుకున్న ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మించింది. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ఖరారు చేసుకుంది. ఈ నెల 28న థియేటర్లలో విడుదల కానుందని ఇన్‌స్టాలో అధికారికంగా ప్రకటించింది చిత్రబృందం. ఈ సందర్భంగా సినిమాకు సంబంధించిన కొత్త పోస్టర్‌ని ఆవిష్కరించింది. ఇందులో కుటుంబం మొత్తం ఎవరి మీదో యుద్ధం ప్రకటించినట్లు ఆయుధాలతో సీరియస్ లుక్కుల్లో కనిపించారు నటీనటులు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమాలో వివేక్ ప్రసన్న, అర్జున్ చిదంబరం తదితరులు కీలకపాత్రలు పోషించారు.